www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 10 నవంబర్ 2022

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్

కోనసీమ



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. కె.ఏనుగుపల్లి హైస్కూల్లో నాడు- నేడు నిధులు రూ.94 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సచివాలయ భవనాన్ని ప్రారంభి,ంచారు. గడపగడపకూ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, సర్పంచ్ తోరం సత్యనారాయణ, కొండేటి వెంకటేశ్వరరావు, పాశర్లపూడి సొసైటీ చైర్ పర్సన్ యువివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుపనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన

శిథిలావస్థకు వసతి గృహం

- భయాందోళనలో విద్యార్థులు
- హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు కరువు
- చర్యలు చేపట్టిని అధికారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురంలో ఎస్‌సి విద్యార్థుల వసతిగృహం శిథిలావస్థకు చేరుకుని కూలడానికి సిద్ధంగా ఉంది. దీంతో విద్యార్థులు క్షణక్షణం భయం భయంగా గడపాల్సి వస్తోంది. 45 సంవత్సరాల క్రితం 1978లో నిర్మించిన ఈ హాస్టల్ ప్రస్తుతం పాడి మరమ్మతులు కూడా నోచుకోకుండా శ్లాబ్ కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇక్కడ విద్యార్థులు సుమారు 100 మంది తలదాచుకుంటున్నారు. వసతి గహ భవనం నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జ్యోతి లక్ష్మి వారికి దీనిపై వినతి పత్రం సమర్పించినా ఫలితం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురం పరిసర ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడే హాస్టల్ నిర్లక్ష్యానికి గురవుతుందని చెప్పడానికి ఈ హాస్టల్ ప్రత్యక్ష సాక్ష్యం. స్థానిక మెయిన్ రోడ్డు లో ఉన్న ఈ హాస్టల్లో గతంలో అనేక మంది దళిత, ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాలు చదువుకుని వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. దీనితోపాటు ఈ హాస్టల్ లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. తాగునీరు, టాయిలెట్ల సౌకర్యాలు సరిగ్గా లేక విద్యార్థులు తగ్గుతూ వచ్చారని. హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు జిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ అధికారులుకు వినతి పత్రాలు అందించారు. విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. 2018 నాటి మెస్, కాస్మోటిక్ చార్జీలు నేటికీ అమలు చేస్తున్నారని, మెనూ ప్రకారం భోజనం పెట్టక, అర్ధాకలి తో సంక్షేమ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాస్మోటిక్ చార్జీ లు నెలలు తరబడి రాక సబ్బులు, కొబ్బరి నూనెలు, పెన్‌లు కొనకోలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మూడు సంవత్సరాలు నుంచి ఎస్‌సి కళాశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న సిబ్బంది కమాటి, కుక్, వాచ్ మెన్ లకు జీతాలు లేవు. జీతాలు లేకుండా పని చేసే కార్మికుల కుటుంబాలు ఏవిధంగా జీవిస్తాయి. ప్రభుత్వం కనీస మానవత్వం తో జీతాలు విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు ధరలు కు అనుగుణంగా పెంచుతాను అని హామీ ఇచ్చింది హామీలు అమలు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు

దీనిపై అధికారులు స్పందించి ఈ శిథిల హాస్టల్ భవనాన్ని తొలగించి ఆధునిక భవనం నిర్మించాలని విద్యార్థుల కోరుతున్నారు. హాస్టల్లో మౌలిక వస్తువులు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు మినరల్ వాటర్ సరైన ఆధునిక బాత్రూములు ఏర్పాటు చేయాలని పారిశుధ్యం మెరుగుపరచాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

రామచంద్రపురం ఎస్‌సి వసతిగృహం

లోపలి గదుల్లో పెచ్చులూడుతున్న శ్లాబ్

పిడిఎస్ యు నాయకులు వినతి

శిథిలావస్థలో ఉన్న రామచంద్రాపురం బాయ్స్ హాస్టల్‌లో సమస్యలను పరిష్కరించాలని పలుసార్లు ఆందోళన చేసిన అధికారులు పట్టించుకోకపోవడం పై జిల్లా నాయకులు బి.సిద్ధు, వేంపల్లి భీమశంకరం ఆందోళన వ్యక్తం చేశారు. చర్యలు చేపట్టే కంటే ముందుగానే ఆధునిక భవనం నిర్మించాలని గతంలో రాజకీయ నాయకులు 30 సెంట్లు స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేశారని వారు ఆరోపించారు దీనిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థి నాయకులు హెచ్చరించారు.

టాయిలెట్లకు వెళ్లే దారి

ప్రజలకు ప్రయోజనకరంగా 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి -అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు దశరథరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 26 జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఫ్యామిలీ డాక్టర్ విధానం హెల్త్ క్లినిక్ లకు ఎక్విప్మెంట్, డ్రగ్స్ సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు ఆయన మాట్లాడు తూ పేదలకు ఉచితంగా అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ పేరుతో కార్యక్రమాలు చేప ట్టిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ తో ఇంటింటికి ఉచిత వైద్యం అందుతుందన్నారు. పిహెచ్‌సిల్లో వైద్యులకు మొబైల్ ఫోన్లు, విలేజ్ క్లినిక్స్, సచివాలయాల్లో డాక్టర్ల ఫోన్ నెంబర్లు ప్రదర్శిస్తారన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్'విధానాన్ని సమర్థంగా అమలు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ పక్కా ప్రణాళికతో సన్నద్ధమైందన్నారు. గత నెల 21వ తేదీన ప్రయోగాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రారంభిం చారని, రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించ నున్న నేపథ్యంలో ప్రత్యేక యాప్ కూడా రూపొందించారన్నారు. గ్రామీ ణ ప్రజలకు ఏ చిన్న ఆరోగ్యసమస్య తలెత్తినా వెంటనే సంప్రదించేందుకు వీలుగా ప్రతి పిహెచ్‌సి వైద్యుడికి మొబైల్ ఫోన్లు అందచేస్తున్నార న్నారు. గ్రామ సచివాలయాల్లోనూ వైద్యులు బయోమెట్రిక్ హాజరుకు వీలు కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా కొత్త భవనాల్లో ఈ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నార న్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్ భరత్ లక్ష్మి వైద్యాధికారులనుద్దే శించి మాట్లాడుతూ ఆశా వర్కర్లు వైద్యం అవసరమైన వారిని గుర్తిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సత్యనారాయణ, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నోడల్ అధికారులు డాక్టర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

తోలుబొమ్మల కళాకారులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి -రామచంద్రపురం

ప్రభుత్వం తోలుబొమ్మ కళాకారులను ఆదుకోవాలని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు విన్నవించారు. బుధవారం కళాకారులు ఆయనను కలిశారు. ప్రాచీన పురాణ, ఇతిహాస కథలను తోలుబొమ్మల ప్రదర్శనల ద్వారా తెలియజేసే కళల ప్రాధాన్యత తగ్గిన నేపథ్యంలో దీనిపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వపరంగా ఆదుకునేలా చర్యలు చేపట్టాలని వారంతా విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ తోలుబొమ్మలతో చక్కటి నైపుణ్యంతో ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రచార కర్తలుగా పేరుపడ్డ తోలుబొమ్మ కళాకారుల ఆదుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వపరంగా మీ కుటుంబాల కనీస ఆర్థిక ప్రయోజనాలు పెంపొందించే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టాలో గుర్తించి ఆ విధంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు తోలుబొమ్మ కళాకారుల కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసే విధంగా సమాచార శాఖ కార్యదర్శితో చర్చించినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి దష్టికి ఈ విషయం తీసుకెళ్తానని ఆయన అన్నారు.

రాళ్లగుంట గ్రామస్తుల సమస్యల వినతి

ఎర్ర పోతవరం గ్రామపంచాయతీ పరిధిలో గల రాళ్లగుంటలో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు గడపగడపకు కార్యక్రమంలో వచ్చిన మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణకు విన్నవించారు. రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై గ్రామస్తులు మంత్రికి ఏకరువు పెట్టారు. దీనిపై మంత్రి సమస్యలు పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిపి పంపన నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మంత్రి వేణును కలిసిన తోలుబొమ్మ కళాకారులు

విద్యార్థునిలు మహి, రామ చంద్రిక

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

ఇంధన వనరుల పొదుపు పై నిర్వహించే పెయింటింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు అక్కా చెల్లెళ్లు ఎంపికయ్యారు. ఈ నెల 14న విశాఖ పరవాడలో నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ లో ఇంధన వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీలకు కె.ఏనుగుపల్లికి చెందిన అడబాబు మహీ, అడబాల రామ చంద్రికలను పోటీలకు ఎంపికైయ్యారు. మహి పెద్దాపురం జవహర్ నవోదయలో 9వ తరగతి చదువుతోంది. ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలపై పాఠశాలల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తూ నాలుగేళ్ల క్రితం జాతీయ అవార్డు అందుకుంది. రామచంద్రిక కె.ఏనుగుపల్లి హైస్కూల్లో 6 వ తరగతి చదువుతోంది. వారిద్దరూ పర్యావరణ పరిరక్షణ, ఇంధన వనరులు పొదుపు, నీటి వనరులు పొదుపు, తదితర అంశాలపై వివిద గ్రామాలు, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రసంశలు అందుకు ఒటున్నారు. పెయింటింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక పట్ల బుధవారం సర్పంచ్ తోలేటి బంగారు నాయుడు, తదితరులు అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



అవును.. ప్రజలకు చెప్పకుండా చేసేవే ఎక్కువ కద్సార్ మనం..!!

ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ఖరీఫ్ సీజన్ 2022 -23కు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామనిజిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అన్నారు. పినపళ్ళలో కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.ముక్కంటి, తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎంపిడిఒ కె..జాన్ లింకన్, వ్యవసాయ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావుల సమక్షంలో బుధవారం ఆయన రైతు భరోసా కేంద్రార్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సంగీత సుభాష్‌తో కలసి కలెక్టర్ ప్రారంభించారు. సర్పంచ్ నుంచి స్థానిక సమస్యలను తెలుసుకొని సానుకూలంగా స్పందించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని ఎటువంటి మోసాలకు తావు ఉండకూడదని రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా పని చేస్తాయన్నారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి ముక్కంటి మాట్లాడుతూ ఇ-క్రాప్ నందు నమోదు చేసుకొని ఇ కెవైసి పూర్తయిన రైతులు, తమ ధాన్యము విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యము కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, సివిల్ సప్లై డిఎం తులసి, డిసిఒ ఎ.రాధాకృష్ణ, వ్యవ సాయ సహాయ సంచాలకులు వై.అనంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జెసి ధ్యానచంద్ర

శాఖల సమన్వయంతో ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి -మండపేట

రైతులు నష్టపోకుండా దళారుల బారిన పడకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయం చేసుకోవాలని జెసి ధ్యానచంద్ర పేర్కొన్నారు. బుధవారం మండపేటలో జిల్లా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు, డివిజన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరి వద్ద ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వ్యవసాయ సహాయకులు పూర్తి స్థాయిలో తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఏడిదలోని రైతు భరోసా కేంద్రం సందర్శించి వాలంటీ్ తోమాట్లాడి వారి యాలు పరిశీలించారు. రవాణా ఛార్జీలకు సంబంధించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుని లారీ అసోసియేషని తెలియజేస్తారని తరువాత కావలసిన వాహనాలు ఏర్పాటు చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి డి. అశోక ప్రతాపరావు తెలిపారు. సమావేశంలో రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు సుబ్రహ్మణ్యం, సివిల్ సప్లయి డిఎం తులసి, డిసిఒ అగ్రికల్చరల్ ఎడి మార్కెటింగ్ విశాలాక్షి, వ్యవసాయ సహాయ సంచాలకురాలు వై. అనంతకుమారి, మండపేట తహశీల్దారు టిఆర్ రాజేశ్వరరావు, వివిధ మండలాల తహసీల్దారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్సు శుక్లా

వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని గైనకాలజిస్ట్ డా.కె.కన్యాకుమారి అన్నారు. బుధవారం అంగర, అచ్యుతాపురం, వాకతిప్ప పిహెచ్‌సి కేంద్రాల్లో ఆయా పి హెచ్‌సిల వైద్యాధికారులు డాక్టర్ పి.రత్నకుమారి, డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ కె.శివరంజని, డాక్టర్ పి.చంద్రమౌళి ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగర పిహెచ్‌సిలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో మండపేట గైనకాలజిస్ట్ డాక్టర్ కె.కన్యాకుమారి 32 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హైరిస్క్ ఉన్నవారిని గుర్తించి ప్రత్యేక వైద్య పరీక్షలునిర్వహించారు. అనంతరం గర్భిణులకు ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. గర్భిణులకు అంగర గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త కె. విజయలక్ష్మి వారికి పలురకాల పండ్లు ను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, టి.మేరీమణి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం జనకల్యాణ్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్.యానాం పిహెచ్‌సి ఆవరణలో బుధవారం మైక్రో ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అమలులో భాగంగా వేదాంత, కెయిర్న్ సంస్థల సహకారంతో గర్భిణిలకు పౌష్టికాహారం వైద్యాధికారి ఎంఎం.శిరీష అందజేశారు. కార్యక్రమంలో జనకల్యాణ్ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను, సిఎస్ఆర్.మేనేజర్ ఎస్ఎం పాషా, డాక్టర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, నగదు అందిస్తున్న టిడిపి నాయకులు

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - అంబాజీపేట

నాగుల్లంక శివారు ఉండ్రాజవరపు పేటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో నిరాశ్రులైన బాధిత కుటుంబాలకు ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పరామర్శించారు. నిరాశ్రులైన శాంతి రత్నం, లలిత రత్నం కుటుంబాలకు పార్లమెంటరీ ఎస్‌సి సెల్ నాయకులు చిన్నం బాల విజయారావు సమకూర్చిన నగదు, బియ్యం, పప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు యు.ప్రకాశరావు, పి.రాము, జి.అశోక్, పెదపూడి శ్రీనివాస్, ఎమ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల హక్కుల కోసం జాతీయ స్థాయి సమావేశం

ప్రజాశక్తి -రామచంద్రపురం

మత్స్యకారుల హక్కుల కోసం నేషనల్ ప్లాట్ ఫామ్ ఫర్ స్మాల్ స్కేల్ ఫిష్ వర్కర్స్ అధ్వర్యంలో ఢిల్లీలో జాతీయ స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 రాష్ట్రాల మత్స్యకార నాయకులు, మేధావులు, సోషల్ వర్కర్స్, హాజరు అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి మత్స్యకారనాయకులు డి. పాల్, నేషనల్ కో- ఆర్డినేటర్ చింతపల్లి సూర్య నారాయణ, న్యాయవాధి, కోలా బాలాజీ, కృష్ణా జిల్లా అధ్యక్షులు, దోమ ఆదినారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షులు, వంకా కొండబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు పోర్టు బాధితులు కోసం, రణస్థలం మండలం, పైడి భీమవరం వద్ద ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ బాధితుల కోసం, కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం బాధితుల కోసం, విశాఖపట్నం, రాంబిల్లి మండల వాడ నర్సాపురం నేవీ నిర్మాణం బాధితులు కోసం, అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, రాజయ్య పేట, దొండవాక, పెద్ద తీనార్ల, చిన్న తీనర్ల దగ్గర ఉన్న హేటిరో డ్రగ్ కెమికల్ ఫ్యాక్టరీ బాధితుల తరుపున, నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు బాధితులు కోసం పోరాటం చేయాలి అని నిర్ణయించారు.

అప్పనపల్లి హైస్కూల్ విద్యార్థులకు కంచాలు వితరణ

విద్యార్థులకు కంచాల వితరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాలా బాలాజీ హైస్కూల్ కు శివకోడు కు చెందిన ఎన్‌ఆర్ఐ పితాని నాగరాజు బుధవారం 100 స్టీల్ కంచాలు, ఎనర్జీ డ్రింక్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం పితాని శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఆర్ఐకి స్వామి వారి చిత్రపటం బహుకరించి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సభ్యురాలు బొంతు నీలిమ, విద్యా కమిటీ చైర్మన్ తులా సుజాత,బి.మదుకుమార్,శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీచేస్తున్న ఎస్ఐ అశోక్

21 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి -మండపేట

పట్టణ పరిధిలో ఎస్ఐ ఎం. అశోక్‌బుధవారం వివిధ వాహనాలు తనిఖీ చేసి 21 వాహన దారులకు అపరాధరుసుము విధించారు. లైసెన్సులు గాని, ఇతర డాక్యుమెంట్లు లేనివి నిబంధనలు పాటించని వారికి రూ.2800 అపరాధ రుసుము విధించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక తరలించే లారీలకు తప్పనిసరిగా టార్పాలిన్ కప్పి ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ అన్నారు.

బాబులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆర్‌ఎస్ టిడిపి శ్రేణులు

బాబులు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గణపతి నాగ సత్యనారాయణ (బాబులు) మృతి పార్టీకి తీరని లోటని రామచంద్రపురం టిడిపి ఇన్ చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం అంబాజీపేట బాబులు కుటుంబ సభ్యులను పరామర్శించి, బాబులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాబులు వివిధ పదవులు నిర్వహించి పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆ అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్ చార్జ్ గంటి హరీష్ మాధూర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెదబాబు, దంతులూరి శ్రీనురాజు, రవణం రాము, జివి.రాఘవులు, నాగాబత్తుల వెంకట సుబ్బారావ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయాలని జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి సిబ్బందికి ఆదేశించారు. బుధవారం గ్రామంలో జగనన్న కాలనీలో..వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. సుమారు 150 గహాలకు విద్యుత్ కనెక్షన్ల నిమిత్తం కరెంటు స్థంభాల వైరింగ్ జరిగిందనీ, రూ.44 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్లు నిర్మాణం జరుగుతోందన్నారు. ఇంటి ఇంటికీ తాగునీరు అందించేందుకు త్వరలోనే వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా ప్రారంభిస్తారని వారు తెలిపారు. ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాల కల్పన చేస్తున్నందున, ఇంకా గహ నిర్మాణాలు ప్రారంభించాల్సిన లబ్ధిదారులు త్వరగా ప్రారంభించాలని అన్నారు.. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డిఇఒ

నాడు - నేడు పనుల పరిశీలన

ప్రజాశకి -కపిలేశ్వరపురం

మండలంలోని నల్లూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు నాలుగు అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. వాటి నిర్మాణ స్థలాన్ని డిఇఒ రవి సాగర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, తరగతి గదుల పరిస్థితులు,తదితర అంశాలను ఎంఇఒ కె.తాతారావును, పాఠశాల హెచ్‌ఎం ఎండివి.లక్ష్మి లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జయలక్ష్మి సొసైటీ డైరెక్టర్ల అరెస్టు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జయలక్ష్మి సొసైటీలో డిపాజిటర్ల సొమ్ములు దుర్వినియోగం కేసులో ఇద్దరు డైరెక్టర్లను అరెస్టు చేసినట్లు సిఐడి అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ తేజోవతికి అందిన సమాచారం మేరకు మంగళవారం సంతాన దీక్ష భాస్కరరావు, అచ్యుతరామయ్యను స్థానిక గౌతమీ ఘాట్ వద్ద అరెస్టు చేశారు. కాకినాడ కేంద్రంగా పని చేస్తున్న జయలక్ష్మి మ్యూచువల్ సొసైటీలో డిపాజిటర్ల సొమ్ములు దుర్వినియోగానికి పాల్పడిన పలు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కేసును దర్యాప్తు కోసం కేసును సిఐడికి బదలాయించారు. ఇప్పటికే ఈ కేసులో జయలక్ష్మి సొసైటీ వ్యవస్థాపకులు రాయపర్రాజు సీతారామాంజనేయులు, రావవరపు బుద్ధి విజయలక్ష్మి, రాయపర్రాజు జయదేవ్ అరెస్టయ్యారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వైస్ ఎంపిపి నరహరిశెట్టి సరోజ అన్నారు. బుధవారం ఉండ్రాజవరం శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి తరం విద్యార్థులకు, పుస్తకాల విలువ తెలియజేయాలని, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు రోజూ గ్రంథాలయాలకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు దొనేపూడి సుధాకర్, సింహాద్రి రామచంద్రరావు, కనకం వీరభద్రరావు, నారాయణ, గ్రంథాలయ నిర్వాహకులు గుత్తికొండ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

దోమ తెగులుతో భారీగా పంట నష్టం

ప్రజాశక్తి - గోకవరం

మండలం పలు గ్రామాల్లో దోమ తెగులు వరి పంటకు భారీగా నష్టం కలిగిస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిలో భాగంగా బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు గోకవరం మండలం వ్యవసాయ శాఖ అధికారిని పి.రాజారత్నంతో కలిసి పరిశీలించారు. రంపయర్రంపాలెం వెళ్లే రోడ్డు మార్గం పక్కన ఉన్న వరి పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో సూడి దోమ లక్షణాలు గమనించామన్నారు. పిల్ల పురుగు, వరి దుబ్బు మొదలు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల దుబ్బులు ఎండి పోతున్నాయని, గింజ పాలు పోసుకునే దశలో దోమ ఆశిస్తే నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. 200 లీటర్ల నీటిలో అధికారులు సూచించిన పురుగు మందులు కలిపి పిచికారి చేస్తే నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి మల్లికార్జున రావు, ఎడిఎ బోసు బాబు వాలంటీర్లు రైతులు పాల్గొన్నారు.

ముక్కామలలో 'పొలం బడి'

ప్రజాశక్తి-పెరవలి

ముక్కామలలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ మహేష్ మాట్లాడుతూ పంటలను ఆశించే తెగుళ్లు పురుగుల నివారణకు ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా చేయాల్సిన నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించవచ్చని అన్నారు. 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది పిఆర్‌పి బజ్జి రైతులు పాల్గొన్నారు.

మినుము పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-తాళ్లపూడి

అన్నదేవరపేటలో రైతు లింగంపల్లి వీరబాబుకు చెందిన పంట పొలంలో బుధవారం మినుము పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పంట కోత ప్రయోగంలో మినుము ఎకరాకి నాలుగు బస్తాల దిగుబడి వచ్చినట్లు గుర్తించామని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మినుము ధర రూ.7 వేల ఆశాజనకంగా ఉన్నప్పటికీ దిగుబడి తగ్గడం వల్ల ఆదేరన వచ్చాం చేశారు. ఎస్.సతీష్, ఎల్.సుధీర్ బాబు, హెచ్‌డిఎఫ్ ప్రతినిధి పోసి బాబు, రైతులు వీరబాబు, శ్రీనివాస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం ద్వారా రైతాంగానికి దళారీ వ్యవస్థను నిర్మూలించే విధంగా రైతులకు అన్ని రకాలుగా ధాన్యం కొనుగోలే కాక రైతులకు వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ యంత్రాలు, రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో రైతులకు బెల్లకల్ ఇబ్బందులు లేకుండా రైతాంగానికి అన్ని విధాలా ఉపయోగపడే విధంగా రైతు భరోసా కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం ధాన్యం పరిశీలన యంత్రాలను ఎంఎల్ఎ చంటిబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, ఏడి మల్లికార్జునరావు, ఎడిఎ బోసు బాబు, ఎఒ పి.రాజారత్నం, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జెడ్‌పి సమావేశం 15వ తేదీకి వాయిదా

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 11న జరగాల్సిన జెడ్‌పి సర్వ సభ్య సమావేశాన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 15వ తేదీకి వాయిదా వేశామని జెడ్‌పి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎవివివి.సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు జెడ్‌పి కార్యాలయంలోని జిసిఎస్ బాలయోగి సమావేశ మందిరంలో జెడ్‌పి చైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశ తేదీ మార్పు అంశాన్ని సభ్యులు, అధికారులు గుర్తించాలని సిఇఒ కోరారు.

సామాజిక స్థలం ఆక్రమణపై నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

కాజులూరు మండలం రాసబంద గ్రామంలో సామాజిక స్థలం ఆక్రమణపై గ్రామస్తులు బుధవారం కాకినాడ ధర్నా చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1986లో మాదిగల కోసం 16 ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వాటిల్లో రెండు స్థలాలను అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించారన్నారు. ఈ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ మేరకు స్థలం రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందించారు.

కొడవలిలో గడప గడపకూ..

ప్రజాశక్తి - పిఠాపురం

గొల్లప్రోలు మండలం కొడవలిలో బుధవారం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం పోలీసు బందోబస్తు మధ్య సాగింది. ప్రతిపక్షాల నిరసనల నేపధ్యంలో ఈ కార్యక్రమానికి పోలీసులు బందోబస్తు చేపట్టారు. పిఠాపురం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ సమక్షంలో ముగ్గురు ఎస్ఐలు, 30 మంది పోలీసులు ఈ బందోబస్తులో పాల్గొన్నారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలపై పలువురు ఫిర్యాదు చేశారు. వాలంటీర్లు సరిగా పనిచేయట్లేదని ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులు, వాలంటీర్లపై ఉందన్నారు. కొడవలిలో రూ.25 కోట్లతో పలు పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిగెల అభిరామ్మ, సర్పంచ్ బుర్ర సూర్యచంద్ర, ఎంపిటిసి సభ్యులు భగవాన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హైస్కూల్ గోడ వివాదం పరిష్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

నామన వెంకాయమ్మ జెడ్‌పి హై స్కూల్ గోడ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైంది. గోడను కూల్చేసిన ఘటనపై ఎంపిపి రాయుడు సునీత, ప్రజాప్రతినిధులు హైస్కూలు ఉపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు. నాడు-నేడు పనులకు సంబంధించి మెటీరియల్ రావడానికి గోడను తొలగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. దీనిపై హెచ్ఎం జె.ఆశాలత ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఎంఎల్‌సి పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశాల మేరకు రాయుడు సునీత, జెడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ ప్రసాద్ సమక్షంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి దూలిపూడి నాగేంద్రప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ మట్టపర్తి శ్రీనివాస్, నాయకులు రాయుడు గంగాధర్, కోపనాతి నాగరాజు, రెడ్డి రెడ్డి బాబు, ఆకుల వెంకన్న, నంది కొళ్ల శ్రీమన్నారాయణ, చిట్టూరి చలపతి పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ ఏజెన్సీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -రౌతులపూడి

సబ్ ప్లాన్ ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నామని ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ అన్నారు. రాఘవపట్నం పంచాయతీలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.30 లక్షలతో నిర్మించిన ఆర్‌బికె కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాఘవపట్నంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని, రౌతులపూడి నుంచి రాఘవపట్నం వరకు ఆర్‌టిసి సర్వీసులు ప్రారంభించాలని పలువురు వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్.పైడిపాల, ఎస్.అగ్రహారంలో నిర్మించిన సచివాలయాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గొల్ల లక్ష్మణమూర్తి, వైస్ ఎంపిపి సూరిరెడ్డి తిరుమలరావులు, ఎంపిడిఒ ఎం.గోవింద, తహశీల్దార్ శివకుమార్, సర్పంచులు ఎస్.శ్రీనివాస్, జి.వరలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు జి.శ్రీను, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు సిహెచ్.సత్తిబాబు, అధికారులు పాల్గొన్నారు.

ఉప్పలపాడులో నిత్యాన్నదానం

గండేపల్లి : ఉప్పలపాడులో ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో నిత్య అన్నదానాన్ని బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, టిటిడి పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ, జెఎస్‌పి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర, ఎన్ఆర్ఐలు పైడా శ్రీరామ్, పైడా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, సిహెచ్.దొరబాబు, కె.రాజా, ఎ.ఆంజనేయులు, తోట రవి, ఒమ్మి రఘురాం, ఎన్ఎవిఎన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై అప్రమత్తం

గండేపల్లి : ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సౌమ్య గర్భిణులకు సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. 50 మంది గర్భిణులకు స్కానింగ్ వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ సౌమ్య తెలిపారు. గండేపల్లికి చెందిన ఐయ్యచి శ్రీనివాస్ గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వృద్ధ జలాల శుద్ధికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు వృద్ధ జలాలను శుద్ధిచేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. బుధవారం ఆయన దుమ్ములపేట, శారదాదేవి ఆలయ ప్రాంతాల్లో మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియను పరిశీలించారు. డ్రైనేజీల్లో ప్రమాదకర, హానికర వ్యర్థాల తీవ్రతను తగ్గించేందుకు రసాయనాలతో శుద్ధి చేస్తున్నామన్నారు. బయో రెమిడియేషన్ ప్రక్రియ ద్వారా కాకినాడలోని రెవెన్యూ కాలనీ, చీడీలపేట దుమ్ములపేట, ప్రాంతాలలో వృద్ధ జలాల శుద్ధి ప్రక్రియ జరుగుతుందన్నారు.

నోటికి నల్లరిబ్బన్లతో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పెద్దాపురం

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటూ పట్టాభి ఆగ్రో పరిశ్రమ కార్మికులు బుధవారం నోటికి నల్ల రిబ్బన్లను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికులను తొలగించి అరు నెలలు గడుస్తున్నాయన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికుల హక్కులను, చట్టాలను పట్టాభి ఆగ్రో పరిశ్రమ యాజమాన్యం కాలరాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలు అమలు చేయకపోయినా కార్మిక శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం ఈ సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు, వడ్డీ సత్యనారాయణ, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ హయాంలో విద్యకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

ముఖ్యమంత్రి జగన్ హయాంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 'నాడు- నేడు'లో భాగంగా రూ.1.55 కోట్లతో నిర్మించిన తరగతి గదుల భవనానికి ప్రారంభోత్సవం, రెండో ఫేజ్‌లో రూ.93 లక్షలతో చేపట్టే ఎనిమిది అదనపు తరగతి గదుల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను ఆయన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. అలాగే అభివృద్ధి పనులకు కౌన్సిలర్ పాలిక కుసుమ, చంటిబాబు దంపతులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బొబ్బర్లంక గ్రామ శివారు పిచ్చికలంక వద్ద గోదావరిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. దీనిపై పోలీసులు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సిహెచ్.సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టమ్‌కు తరలించారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి-సఖినేటిపల్లి

అచ్చన్న పాలెంలో కడుపునొప్పి తాళలేక యువకుడు గడ్డి మందు సేవించి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సఖినేటిపల్లి పోలీసులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం.. అచ్చన్న పాలెం ఎస్‌సి కాలనీకి చెందిన పెనుమాక అనంద్ నందు (24) కడుపునొప్పి తాళలేక, ఈనెల 5న గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం యువకుడిని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అనంతరం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెం దాడు. దీనిపై కేసు నమోదైంది.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - సీతానగరం

మంగళవారం సింగవరం గ్రామ శివారులో పేకాట శిబిరం పై సీతానగరం ఎస్ఐ శుభ శేఖర్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.1520 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచామని ఎస్ఐ తెలిపారు.

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 176/2020
Between:
Padala Sriniavasa Reddy, S/o. P.Parasurama Reddy, Hindu, aged 36 years, Business, resident of D.No. 60-7-23/1, P&T Colony, Rajamahendravaram, RJY JCJC. --వాది
AND
Pericherla Hemalatha, W/o. P.Ramakrishna Raju (late), aged 40 years, House wife, R/o. D.No. 68-10A-17, Navbharat Public School Road, Vidyutnagar, Kakinada, Kakinada Junior Civil Judge Court Jurisdiction. --ప్రతివాది
పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపుచున్నారు. కావున ది. 21-11-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వసంత శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్, కాకినాడ
9-11-2022 సెల్: 9848054030

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 20/2020
O.S. No. 176/2020
Between:
Padala Sriniavasa Reddy, S/o. P.Parasurama Reddy, Hindu, aged 36 years, Business, resident of D.No. 60-7-23/1, P&T Colony, Rajamahendravaram, RJY JCJC. -పిటిషనర్/వాది
AND
Pericherla Hemalatha, W/o. P.Ramakrishna Raju (late), aged 40 years, House wife, R/o. D.No. 68-10A-17, Navbharat Public School Road, Vidyutnagar, Kakinada, Kakinada Junior Civil Judge Court Jurisdiction. -రెస్పాండెంట్/ప్రతివాది
పై నంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపుచున్నారు. కావున ది. 21-11-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వసంత శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్, కాకినాడ
9-11-2022 సెల్: 9848054030

15 నుంచి యువజనోత్సవాలు

ప్రజాశక్తి -అమలాపురం

అంబేద్కర్ భవన్ నందు ఈ నెల 15న జిల్లా స్థాయిలో నిర్వహించే యువజనోత్సవాల్లో యువత పాల్గొనాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 15-29 సంవత్సరముల మధ్య వయస్సు గల యువతీ, యువ కులకు వివిధ సాంస్కృతిక అంశాలలో జిల్లా స్థాయిలో పోటీలను జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్విక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

నూతన విద్యావిధానంతో ప్రతికూల ప్రభావం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శివప్రసాద్ అన్నారు. భీమనపల్లిలో మండల శాఖ అధ్యక్షులు చిక్కం మైనర్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బివి. సత్యనారాయణ, సభ్యత్వాలు చిక్కం మైనర్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస్, జిల్లా మహిళా కన్వీనర్ వి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -అమలాపురం/అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు బుధవారం మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎస్. నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎఒ కరాటం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ చిర్ల జోగేశ్వరరావు బుధవారం పరామర్శించారు నేలటూరు గ్రామంలో పోలేశ్వరరావు కుటుంబ సభ్యులను, బొప్పే సూర్యారావు కుటుంబ సభ్యులను, యాళ్లగడ ఏసుబు కుటుంబ సభ్యులను, నల్లూరు గ్రామంలో గుడెల సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ, పలువురు నాయకులు పరామర్శించారు.

ఎస్.అగ్రహారంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్.అగ్రహారంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ బుధవారం కాకినాడ ఎంపీ వంగా గీతతో కలిసి గ్రామంలో ఇంటింటా పర్యటించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గొల్ల లక్ష్మణమూర్తి, ఎంపిడిఒ గోవింద, సర్పంచ్ ఎస్.శ్రీను, వైసిపి మండల అధ్యక్షులు శ్రీను సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులకు అధునాతన పరికరాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పూడిక తీత పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఒఎన్‌జిసి సంస్థ అధునాతన పరికరాన్ని కార్పొరేషన్‌కు సమకూర్చింది. రూ 40 లక్షల సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన రోబోటిక్ స్కావెంజింగ్ మిషన్‌ను సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదేశ్ కుమార్ బుధవారం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఒఎన్‌జిసి ఇడి ఆదేశ్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా 12 రోబోటిక్ స్కావెంజింగ్ మిషన్లు సమకూర్చామన్నారు. ఇటీవల విశాఖ నగరపాలక సంస్థకు కూడా అందజేశామన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ మాట్లాడుతూ మ్యాన్ హోల్స్, అండర్ గ్రౌండ్ డ్రైన్‌లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఒఎన్‌జిసి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి హెచ్ఆర్ మేనేజర్ డి.మల్లిక్, డిఇ మాధవి, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ప్రజాశక్తి -రామచంద్రపురం

తొలకరిలో రైతులు పండించిన ధాన్యం అంతా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆర్‌బికెల్లో ధాన్యాన్ని విక్రయించాలని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. బుధవారం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ధాన్యం కొనుగోలుపై ప్రకటన చేయాలని తహశీల్దార్ తేజేశ్వరరావుకు సూచించారు. మండలంలోని 19 ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. రెండో పంటకు కూడా తగినా నీరు వస్తుందన్నారు. గ్రామాల్లో చెత్తను తొలగించేందుకు ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలన్నారు. ఎంపిటిసి సభ్యుడు చిక్కాల స్వామి మాట్లాడుతూ ఆర్‌బికెల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటనలు ఇస్తున్నా, ఎవరూ ఎందుకు కొనడం లేదని అధికారులను నిలదీశారు. 8 నెలలుగా తోటపేటలో ఉపాధి పనులు నిలిపివేయడం పట్టించుకోవట్లేదని, ఫీల్డ్ అసిస్టెంట్ నియమించేందుకు సర్పంచ్ పైరవీలు సాగిస్తున్నారని ఎంపిటిసి సభ్యులు నాగ సంధ్య అధికారులను నిలదీశారు. ఎంపిటిసి భవాని మాట్లాడుతూ అంగన్‌వాడీల, పాఠశాలలకు సరఫరా అయ్యే గుడ్ల నాసిరకంగా ఉంటున్నాయని ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్యాస్ బండపై అదనంగా రూ.60 నుంచి రూ.70 వసూలు చేస్తున్నారన్నారు. దీనిపై రెవెన్యూ శాఖ స్పందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద నియమించిన సిబ్బందికి సంబంధించి తమకు ఎలాంటి సమాచారం లేదని పలువురు సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లో జరిగే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను పిలవడం లేదని, తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని కపవరం ఎంపిటిసి సభ్యుడు రెడ్డం సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్, వ్యవసాయ సమస్యలను పలువురు సభ్యులు ప్రస్తావించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యుడు ఎం.వెంకటేశ్వరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపిడిఒ కీర్తి స్పందన, తహశీల్దార్ తేజేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఎం.రాజు, ఇఒపిఆర్‌డి ఎస్.సాలోన్‌రాజు, ఎంఇఒ ఎం.శ్రీనివాస్, ఎఒ ఎస్.సత్యప్రసాద్ ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ టివిఎస్.సూర్యనారాయణ, సిడిపిఒ వరాహ లక్ష్మి తదితరులు హాజరయ్యారు. తొలుత ఓదూరు సర్పంచ్ బుంగ మేరి మృతికి సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు, పాల్గొన్న ఎంపిపి తదితరులు

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 37/2018
Between:
పిటీషనర్: మేడ్లి రవికుమార్
రెస్పాండెంట్లు: మారుతి ఫైనాన్స్, రావులపాలెం మేనేజింగ్ పార్టనర్, వెంకటేశ్వరరావు, వగైరాలు
To:
11వ రెస్పాండెంటు: శివసాయి ఫైనాన్స్, రావులపాలెం, మేనేజింగ్ పార్టనర్, శ్రీనివాసరెడ్డి
ఈ నెంబరు పిటిషను యందు 11వ రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు కోర్టు మరియు పోస్టు ద్వారా పంపినప్పటికీ సదరు 11వ రెస్పాండెంటును అమలు కానందున ఇందుమూలముగా నోటీసు నిమిత్తం ది. 29-11-2022వ తేదిన ఉదయం 10.30 గంటలకు వాయిదా అయి ఉన్నందున సదరు తేదిని స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఏదేని తెలియపర్చుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
మాకిరెడ్డి ఆదినారాయణరావు
పిటిషనర్ తరపు అడ్వకేటు, అమలాపురం
సెల్:9848059496

దీక్షా శిబిరంలో పాల్గొన్న సంఘాల నాయకులు

మద్దతు ధర లభించేలా చర్యలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

రైతులకు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, సొసైటీ సీఈఓలకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఆర్ బి కె వాలంటీర్లకు, ధాన్యం కొనుగోలు, నాణ్యత ప్రమాణాలు, నియమ నిబంధనలు, తదితర అంశాలపై ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో తహశీల్దార్ పి. చిన్నారావు, మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రకాష్, ఆర్ ఎ సంధ్య తదితరులు పాల్గొన్నారు. ఆలమూరు రైతులు తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా మాత్రమే విక్రయించుకోవాలని తహశీల్దార్ జి.లక్ష్మీపతి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియాలో ప్రైవేట్ మిల్లులో విక్రయించుకోవచ్చని రెండు రోజులలో ఒక ప్రకటన చేయబడతాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ఇలా అసత్య ప్రచారాలు చేసే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దంగేటి రాంబాబు అరెస్టుకు డిమాండ్

ప్రజాశక్తి అమలాపురం

చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి, ఎస్‌టి మహిళా ఉద్యోగిని రోడ్డ భవాని మృతికి కారకుడైన దంగేటి రాంబాబును అరెస్టు చేసి శిక్షించాలని భవానీ న్యాయ పోరాట సమితి డిమాండ్ చేసింది.కలెక్టరేట్ వద్ద భవాని న్యాయ పోరాట సమితి ఆధ్వర్యం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 69వ రోజుకి చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు గిడ్డ వెంకటేశ్వరరావు ప్రజా చైతన్య వేదిక భీమా మహేష్, పోల మూరి సురేష్, వినికె పార్టీ జిల్లా అధ్యక్షుడు బొంతు రమణ, భీమ్ సైనిక్ మెరుగు శివ, డేవిడ్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి నిమోనియాపై అవగాహన

ప్రజాశక్తి -ఆత్రేయపురం

నిమోనియా వ్యాధి పై 12 వ తేదీ నుండి ఇంటింటికి వెళ్లి ఈ వ్యాధి అవగాహన కల్పిస్తామనిలని ర్యాలి పిహెచ్‌సి వైద్యాధికారి సునీత సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఎఎన్ఎం, ఆశ వర్కర్లలో పిహెచ్‌సి సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించారు నిమోనియా వ్యాధి వచ్చే లోపు వ్యాపిస్తుందన్నారు. ఇది ప్రాణాంతకమైన వ్యాధని, వ్యాధి లక్షణాలు దగ్గు, జలుబు ఎక్కువగా ఉండటం, ఎక్కువ సార్లు దేగుతాను తరచుగా శ్వాస తీసుకోవటం, వంటి సమయంలో డొక్కలు ఎగరవేయడమని అన్నారు. నిమోనియా వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

సొసైటీలకు మినహాయింపు ఇవ్వాలి

మండపేటధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సొసైటీలకు మినహాయింపు ఇవ్వాలని ఎపి స్టేట్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి బి. వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఆర్‌బికెలకు అప్పగించి సహకార సంఘాలను సపోర్టింగ్ ఏజెన్సీలుగా పనిచేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత రబీ సీజన్ వరకు సొసైటీలు ఆర్‌బికెలు కలిసి ధాన్యం కొనుగోలు పనులను చేశామన్నారు. ప్రస్తుతం సొసైటీలు పూర్తి బాధ్యతలు అప్పగించి ఆర్‌బికెల ప్రమేయం తగ్గించడం ద్వారాక్షేత్రస్థాయిలో సహకార సంఘాలు ఇబ్బందులకు గురికాక తప్పదన్నారు. సిబిల్ స్కోర్ పై ఆధారంగా నియమించిన టిఎలు సొసైటీ సీఈఓల సూచనలు పాటించడం లేదన్నారు.

ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

అమలాపురం డిఎల్‌పిఒ‌డిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జి.మల్లికార్జున రావు బుధవారం ఇంచార్జ్ డిఎల్‌పిఒగా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం డిఎల్‌పిఒ ఆర్.విక్టర్ మూడు సంవత్సరాలు పనిచేసి కాకినాడ డిఒఒగా పదోన్నతి మీద వెళ్లడంతో మల్లికార్జున్ రావు ఈ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని గ్రామ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు సూరపరాజు, మండల అధ్యక్షులు రెడ్డి శిరీష తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పిఠాపురం వారి కోర్టులో
E.P. No. 7/2017 in O.S. No. 150/2012
Between:
తాళ్లూరి రాయుడు అనే రాంబాబు -డిక్రీ హోల్డరు/ వాది
మరియు
జీలకర్ర సత్తిబాబు అనే పెద సత్తిబాబు -జడ్జిమెంటు డెటార్/ ప్రతివాది
పై నెంబరు అమలు గ్రంథములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటారు/ప్రతివాది స్థావర ఆస్తిని హక్కుభుక్తముల్ని గల యావ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని యిక్షోరు షరతులు ప్రకారం పై కోర్టు వారి ఎదుట ది. 11-11-2022వ తేదీ శుక్రవారం ఉదయం గం॥ 10-00 నుండి బహిరంగ వేలము వేయుదురు. కావున సదరు ఆస్తిని పాడుకొనదలచినవారు పై కోర్టువారి ఎదుట యుండి అవసరమగు ధరావతు చెల్లించి సదరు బహిరంగ వేలంలో పాల్గొని పాడుకోవచ్చునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట సబ్-డివిజను, సామర్లకోట సబ్ రిజిష్ట్రీ, పిఠాపురం మండలం, విరవాడ గ్రామము, విరవాడ పంచాయితీలో చేయున్న డోర్ నెం. 8-123 (కొత్త డోర్ నెం. 8-140/ఎ) అయిన రు. 0-04 సెంట్ల గల జడ్జిమెంటు డెటార్/ ప్రతివాది చెందిన ఆర్.సి.సి. బిల్డింగు మరియు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు: పంచాయితీ ఆఫీస్.
పడమర: ఉమర్ ఆలీషా ప్రార్ధనా మందిరం.
ఉత్తరం: పంచాయితీ రోడ్డు.
దక్షిణం: జీలకర్ర నారాయణరావు గారి ఇల్లు.
సదరు పై హద్దుల మధ్యనున్న ఆర్.సి.సి. బిల్డింగు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, కరెంటు మరియు ఎలక్ట్రికల్ ఫిట్టింగులు వగైరా యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.
డిక్రీ హోల్డరు విలువ: రూ. 2,50,000/-
సామాన్య విలువ: రూ. 9,00,000/-
మార్కెట్ విలువ: రూ. 7,50,000/-
జడ్జిమెంటు డెటారు విలువ: లేదు
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలంపు తేదీ: 11-11-2022
కంద వెంకటరమణ, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9346330567

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్టు క్లాసు మెజిస్ట్రేటు వారి కోర్టు
C.C.No. 247/2017
Between:
Mare Thomas Victor ...Petitioner /Complainant
AND
Karedla Chakra Rao @ Chakri, S/o. Ganga Rao, D.No.6-5/7, Adapa Vari Street, Karakuduru, Pedapudi Mandal, Kakinada District. ...Respondent / Accused
పై నంబరు కేసులో ఫిర్యాది అయిన మారే థామస్ విక్టర్ మీపై చెక్ బౌన్స్ కేసు వేసినారు. మీకు కోర్టు సమన్లు పంపగా మీరు కోర్టు వారి ఎదుట హాజరు కాలేదు. కోర్టు వారు మీ పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినారు. కావున మీరు ప్రకటన ద్వారా కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది.12-12-2022వ తేదీ ఉదయం 10:30 గం॥లకు కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)
కోర్టు వాయిదా తేదీ : ది.12-12-2022
టి.పృథ్వీరాజు, అడ్వకేట్, కాకినాడ. సెల్: 96188 72222